క్లుప్తంగా

ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే మహిళలపై అత్యాచారాలు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : ప్రభుత్వాల నిర్లక్ష్యంతోనే మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. శనివారం కుడకుడలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. దోపిడీ, శారీరక, మానసిక హింస లేని సమాజం కోసం జరుగుతున్న ప్రగతిశీల మహిళా పోరాటాలకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి ఒంటి కొమ్ము సంతోషిమాత, కోశాధికారి మోటకట్ల జయమ్మ, ఐతరాజు పద్మ, కట్ట కల్పన, పావని, చందనబోయిన ఆదిలక్ష్మి, పజ్జూరి రేణుక తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ నెల 10 నుంచి జరిగే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ యాత్ర మండల కోఆర్డినేటర్ జీడి వీరస్వామి కోరారు. శనివారం అర్వపల్లిలో పాదయాత్ర సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల వారీగా నిర్వహించే షెడ్యూల్‌ను ప్రకటించారు. 10న తిమ్మాపురం, 11న కోడూరు, 12న లోయపల్లి, నాన్యతండా, 13న కోమటిపల్లి, సూర్యానాయక్‌తండా, 14న కొమ్మాల, 15న అడివెంల, 16న కుంచమర్తి, ఉయ్యాలవాడ, 17న రామన్నగూడెం, 18న వేల్పుచర్ల, 19న కాసర్లపహాడ్, 20న బొల్లంపల్లి, 21న పర్సాయపల్లి, 22న జాజిరెడ్డిగూడెం, 23న అర్వపల్లిలలో పాదయాత్ర జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామ గ్రామాన యాత్ర ఉద్దేశాన్ని ప్రజలకు వివరించి, గత పదేళ్లుగా భారత రాజ్యాంగంపై జరుగుతున్న దాడిని తెలియజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశ్నార్థకంగా ఐటీఐ విద్యార్థుల భవిష్యత్తు

అర్వపల్లి : ఐటీఐ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని తెలంగాణ రాష్ట్ర ఐటీఐ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు మనుబోతుల శివకుమార్‌యాదవ్ అన్నారు. శనివారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ నియామకాల్లో ఐటీఐ విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని చెప్పారు. 10వ తరగతి తర్వాత ఐటీఐ పూర్తి చేసిన వేలాదిమంది విద్యార్థులు నిరుద్యోగంలో మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఐటీఐ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు రాసాల శివ, దురుసోజు నవీన్, పులిచర్ల నిఖిల్, బైరబోయిన అజయ్, తంతెనపల్లి నరేష్, సందీప్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

అర్వపల్లి: మండలంలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన కంపసాటి సత్తయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ద్వారా మంజూరైన రూ.లక్ష చెక్కును శనివారం డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, నాయకులు కూరాకుల యుగంధర్, వేముల రమేష్, వేముల భిక్షం, కె.సోమయ్య, నాగార్జున, అజీం, చినఅంజయ్య, శ్రీరాములు, సాయి, సుందర్, ఉయ్యాల రవి తదితరులు పాల్గొన్నారు.

గాజు సీసాలో సీతారాముల బొమ్మలు



సీసాలో సీతారాముడు, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి బొమ్మలు

తాళ్లగడ్డ (సూర్యాపేట) : జిల్లా కేంద్రంలోని 25వ వార్డుకు చెందిన కార్పెంటర్ కూరెళ్ల పోతులూరాచారి రాజకీయ నాయకులు, జాతీయ నాయకుల బొమ్మలను సీసాలో రూపొందిస్తూ పేరుప్రఖ్యాతలు సంపాదించాడు. శ్రీరామనవమి సందర్భంగా బాల రాముడు, రాములవారు, లక్ష్మణుడు, సీతా దేవి, ఆంజనేయస్వామి బొమ్మలను కూడా సీసాలో రూపొందించాడు. ఒక్కొక్క బొమ్మను ఇరవై రోజుల చొప్పున 80 రోజుల పాటు శ్రమించి బొమ్మలను తయారుచేసినట్లు పోతులూరాచారి తెలిపారు.



బాల రాముడి బొమ్మ

బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళి

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో శనివారం భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటాలు, విగ్రహాల వద్ద నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భారతదేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట అర్బన్ : బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్



చివ్వెంల : పట్టిఖమ్మంపహాడ్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



అర్వపల్లి : కొమ్మాలలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తుంగతుర్తి : బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నాగారం : బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



సూర్యాపేటలోని ఎస్పీ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ, తదితరులు



తిరుమలగిరి : మార్కెట్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్



పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది



మద్దిరాల : చందుపట్లలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



నూతనకల్ : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



సూర్యాపేట అర్బన్ : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ అధికారులు



చివ్వెంల : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



అర్వపల్లి : తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది

తిరుగులేని జననేత దాయం విక్రమ్‌రెడ్డి



వెంపటిలో దాయం విక్రమ్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



విక్రమ్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు

తుంగతుర్తి : వెంపటి గ్రామ మాజీ సర్పంచ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దాయం విక్రమ్‌రెడ్డి తిరుగులేని జననేత అని పలువురు నాయకులు అన్నారు. శుక్రవారం రాత్రి దాయం విక్రమ్‌రెడ్డి మృతి చెందడంతో శనివారం ఆయన పార్థివదేహాన్ని వివిధ పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించి మాట్లాడారు. దాయం విక్రమ్‌రెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న వారిలో మల్లు కపోతం రెడ్డి, ఉపేందర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రామిరెడ్డి, అరుంధతి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాంరెడ్డి, సుధాకర్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, తాటి విజయమ్మ, డేగల జనార్దన్, మేకపోతుల మల్లయ్య, కృష్ణ, వెంకట్ రెడ్డి , కర్ణాకర్ రెడ్డి, పాండు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

దాయం విక్రమ్‌రెడ్డికి పలువురి నివాళి

తుంగతుర్తి : వెంపటిలో దాయం విక్రమ్‌రెడ్డి మృతదేహానికి శనివారం సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఎస్‌ఏ రజాక్, రఘునందన్ రెడ్డి, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, ధూపా టి రవి, శ్రీరాంరెడ్డి, రమేష్, సాయిలు, యాదగిరి, జీడి భిక్షం, నెమ్మాది భిక్షం ఉన్నారు.

నివాళులర్పించిన సంకినేని..

వెంపటిలో దాయం విక్రమ్‌రెడ్డి మృతదేహానికి శనివారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు నివాళులర్పించారు. వారితో పాటు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు, నియోజకవర్గ కన్వీనర్ కాప రవి, మండల అధ్యక్షుడు నారాయణ దాస్ నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, సీనియర్ నాయకులు, మహేందర్, ఉప్పలయ్య, లింగయ్య, చిరంజీవి, సాగర్, శ్రీనివాస్, రఫిక్, లింగమల్లు, రమేష్, సుధాకర్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి సైనికుడిలా పనిచేయాలి

మద్దిరాల : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శనివారం మండల పరిధిలోని గోరెంట్ల గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు వద్దాణం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ఆవిర్భావ వేడుకలు ఈ నెల 6నుంచి 25వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల ఉప్పలయ్యగౌడ్, విక్రమాచారి, శ్రీహరి, రాము, యాకయ్య, మల్లేష్, రమేష్, జనార్దన్, సోమిరెడ్డి, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వన నర్సరీ పరిశీలన

అర్వపల్లి : వేసవిలో మొక్కలు ఎండిపోకుండా వాటిని కాపాడాలని ఎంపీడీఓ టి.గోపి తెలిపారు. మండలంలోని కోమటిపల్లి వననర్సరీని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళల్లో మొక్కలకు నీళ్లు పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ తేలు పరశురాములు, నిర్వాహకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



తిరుమలగిరిలో చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో శనివారం నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి, మోత్కూర్, అడ్డగూడూర్, శాలిగౌరారం, మద్దిరాల, నాగారం, జాజిరెడ్డిగూడెం, నూతన్‌కల్, తుంగతుర్తి మండలాలకు చెందిన 265 మందికి సీఎం సహాయ నిధి, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చామంతి నరేష్, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, ఆర్‌ఐ సుజిత్ రెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

మద్దిరాల : బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు. శనివారం మామిండ్లమడవ గ్రామంలో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ విధానాలను పక్కకు పెట్టి సొంతంగా నిర్ణయాలను అమలు చేస్తోందన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి వెంకన్న, బర్పటి ఉపేందర్, పాక అమృతమల్లు, పచ్చిపాల సుమతీ వెంకన్న, వాసంపెల్లి వెంకట్ రెడ్డి, భిక్షం, కోడి శ్రీశైలం, కసనబోయిన లింగయ్య, భాషా, శ్రీనివాస్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పొలాల్లో నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : ఏనెకుంట తండాలోని ఎండిన పొలాల్లో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్, గ్రామ నాయకులు పూర్యా నాయక్, రమేష్ నాయక్, విజయ్ నాయక్ పాల్గొన్నారు.

వైభవంగా అష్టోత్తర శతఘటాభిషేకం



అష్టోత్తర శతఘటాభిషేకానికి హాజరైన మహిళలు



అలంకరణలో దేవతామూర్తుల విగ్రహాలు

తాళ్లగడ్డ(సూర్యాపేట) : శ్రీసీతారామ కల్యాణం, వసంత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని బొడ్రాయి బజార్‌లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శనివారం 73వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామికి అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించారు. మందిర అర్చకులు దరూరి సింగరాచార్యులు, రాఘవాచార్యులు ప్రత్యేక పూజలు జరిపారు. శ్రీరామ అష్టోత్తర నామార్చనతోపాటు ఎదుర్కోలు మహోత్సవం నిర్వహించారు. సాయంత్రం మహిళలతో సీతారామచంద్రస్వామి వారి కల్యాణ తలంబ్రాలు కలిపించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నిష్టగా సీతారాములకు తలంబ్రాలు

ఆత్మకూర్(ఎస్) : శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే సీతారాముల కల్యాణోత్సవానికి తలంబ్రాలు సిద్ధమవుతున్నాయి. మామూలుగా గుడికి వెళ్లే భక్తులు, కమిటీ ఆధ్వర్యంలో బియ్యాన్ని సేకరించి పసుపు కుంకుమలతో తలంబ్రాలు చేస్తుంటారు. అయితే మండల పరిధిలోని కందగట్ల గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి భక్తబృందం వినూత్నంగా ఆలోచించి భద్రాచలంలో మాదిరిగానే తలంబ్రాలు చేయాలని భావించారు. ఇందుకు గ్రామానికి ఓ భక్తుడు తన పొలంలో పండించిన 20 కిలోల వడ్లను ఇచ్చారు. ఈ వడ్లను దేవాలయ ఆవరణలో ఆరబెట్టి వారం రోజులుగా మహిళా భక్తులు రాత్రి 7గంటల సమయంలో వచ్చి ఒక్కో వరి గింజ పొట్టు వలుస్తున్నారు. ఇలా అక్షింతలు, తలంబ్రాలను గ్రామానికి చెందిన దాదాపు 50 మంది భక్తులు తయారు చేస్తుండగా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలంలో తప్ప ఇంకెక్కడ చేయని విధంగా తయారు చేయడం రాములోరిపై తమకున్న భక్తికి నిదర్శనం అని భక్తులు అంటున్నారు.


గోటి తలంబ్రాల సమర్పణ

తాళ్లగడ్డ : పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో జరిగే సీతారామచంద్ర స్వామి కల్యాణానికి సూర్యాపేట మండలం బాలెంల గ్రామానికి చెందిన శివరాత్రి ముత్యాలు, యాదమ్మ దంపతులు గోటితో వలిచిన 1కేజీ 250 గ్రాముల బియ్యాన్ని శనివారం దేవాలయ కమిటీకి అందజేశారు. అలాగే బొడ్రాయి బజార్‌లోని శ్రీవేదాంత భజన మందిరంలో జరిగే కల్యాణానికి కూడా ఒలిచిన బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.

శ్రీరామనవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబు



సూర్యాపేట : ముస్తాబైన వేదాంత భజన మందిరం



అర్వపల్లి : వేడుకలకు సిద్ధమైన సూర్యక్షేత్రం

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురంలోని సూర్యక్షేత్రం, అర్వపల్లి, జాజిరెడ్డిగూడెంలలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాలు, వివిధ గ్రామాల రామాలయాల్లో శ్రీరామనవమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయాల వద్ద సౌకర్యాలు కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబైంది. వేడుకల సందర్భంగా భక్తులకు ఆలయం వద్ద ఇబ్బందులు కలుగకుండా చలవపందిళ్లు, మంచినీటి సౌకర్యం, భోజన వసతులు ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామచందర్‌రావు తెలిపారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



సర్టిఫికెట్లతో శిక్షణ పొందిన మహిళలు, పాల్గొన్న గండూరి కృపాకర్, తదితరులు

తాళ్లగడ్డ(సూర్యాపేట) : మహిళలు ఆర్థిక ప్రగతి సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గండూరి కృపాకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి చార్టర్ ప్రెసిడెంట్ ఇరిగి కోటేశ్వరి అన్నారు. శనివారం పట్టణంలోని భగవాన్ ఆయుర్వేదిక్ బిల్డింగ్ నందు స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ, సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జర్దోసి, మగ్గం వర్క్స్ శిక్షణ తరగతులను వారు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం టైలరింగ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి సూర్యాపేట ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి అధ్యక్షురాలు బి.శ్రీదేవి, తస్నీరు ప్రమీల, కేతిరెడ్డి పద్మ, పగిళ్ల రేణుక, ట్రైనర్స్ గుండపునేని లక్ష్మి, శ్రీరామదాసు రేణుక, కుక్కడపు భిక్షం, సందీప్, ఇస్మాయిల్, కళ్యాణ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెంలో అస్తవ్యస్తంగా డ్రెయినేజీ

- ప్రధాన వీధులలో మురుగు కాలువలు లేక ప్రజలకు ఇబ్బందులు
- అవసరమైన చోట డ్రెయినేజీలు, సీసీరోడ్లు నిర్మించాలని వినతి



10వ వార్డులో చర్చి ఎదుట నిలిచిన మురుగు



1వ వార్డులో నిలిచిన మురుగు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని వీధులలో కాలువల నిర్మాణం జరగాల్సి ఉండగా.. మరికొన్ని చోట్ల ఉన్న కాలువలు కూడా దెబ్బతిన్నాయి. జాజిరెడ్డిగూడెంలని 1, 2, 3, 10 వార్డులలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యవస్తంగా మారింది. గ్రామంలోని పాత ఎస్సీకాలనీ చర్చి వద్ద నుంచి కొత్తగూడెం రోడ్డు 365 హైవే వరకు ఇటీవల సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. అయితే ఈ రోడ్డుకు ఇరువైపులా మురుగు కాలువలు నిర్మించాల్సి ఉంది. ఇక్కడ మురుగు కాలువలు లేక ప్రతి పంట సీజన్‌లో మురుగునీటితో పంటలు మునుగుతున్నాయి. ఇక్కడ కాలువల నిర్మాణం వెంటనే చేపట్టాల్సి ఉంది. అలాగే 1వ వార్డులోని వీధుల్లో మురుగునీరు నిలిచి దోమలకు నిలయంగా మారుతున్నాయి. దుర్వాసన వెదజల్లడం, దోమల బెడదతో వార్డు ప్రజలు బోదకాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా తుంగగూడెం రోడ్డునుంచి మసీదు, ముత్యాలమ్మ గుడి వరకు, పాత ఎస్సీకాలనీ చర్చి నుంచి హాస్టల్ వెంట హైవే వరకు, హైవే వద్ద నుంచి సీసీ రోడ్డు వెంట రోడ్డుకిరువైపులా గ్రామం వరకు మురుగు కాలువలు నిర్మించాల్సి ఉంది. అలాగే చర్చి నుంచి హాస్టల్ (దండుబాట) వరకు సీసీరోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి



మండలంలోనే పెద్దదైన జాజిరెడ్డిగూడెంలో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలి. అవసరమైన చోట్ల మురుగు కాలువలు, సీసీ రోడ్లను నిర్మించాలి. మురుగునీరు నిలువ ఉండకుండా తగు ప్రణాళికను రూపొందించి చర్యలు తీసుకోవాలి.

– బింగి కృష్ణమూర్తి, సామాజిక కార్యకర్త

ఘనంగా సర్వోత్తమ్‌రెడ్డి జన్మదిన వేడుకలు



సూర్యాపేటలో కేక్ కట్ చేస్తున్న చెవిటి వెంకన్నయాదవ్, తదితరులు

భానుపురి : ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అంజద్‌అలీ, మార్కెట్ డైరెక్టర్ ధరావతు వీరన్న నాయక్, నాయకులు వేములకొండ పద్మ, తంగేళ్ల కరుణాకర్‌రెడ్డి, నాగుల వాసు, చింతమల రమేష్, రావుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు తొమ్మిదిశాతం రిజర్వేషన్ హర్షణీయం

తాళ్లగడ్డ(సూర్యాపేట) : తెలంగాణలో మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్‌ను తీర్మానించడం హర్షించదగ్గ విషయమని మాదిగ జేఏసీ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని ఖమ్మంరోడ్డులో అంబేద్కర్ చౌరస్తా వద్ద మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏప్రిల్ చివరి వారంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, మాదిగ జర్నలిస్ట్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఎడ్వర్డ్, యువజన విభాగం అధ్యక్షుడు బొజ్జ సంజయ్, నరేష్, రాణాప్రతాప్, భరత్ పాల్గొన్నారు.